క్లుప్తంగా

చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

సత్తుపల్లిరూరల్: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సత్తుపల్లి సీనియర్ సివిల్‌జడ్జి పి.అరుణకుమారి అన్నారు. స్థానిక శ్రీశక్తి భవనంలో సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. గృహహింసా చట్టంపై వివరించారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదిలు ఎస్.విజయ్‌కుమార్, బి.అయ్యప్ప, సాంబశివ రావు, జమలయ్య పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



సామగ్రి అందిస్తున్న
అల్ ఫలాహ్ యూత్ కమిటీ సభ్యులు

వైరా: వైరాలోని హజ్రత్ అలీ ఇబ్నేఅబీ తాలిబ్ మసీదుకు సంబంధించిన అల్ ఫలాహ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు సోమవారం రంజాన్‌తోఫా పంపిణీ చేశారు. దాతల సహకారంతో విరాళాలు సేకరించి ఒక్కో కుటుంబానికి 15 కేజీల బియ్యం, ఏడు రకాల నిత్యావసరాలు, కొంత నగదును గడప గడపకు వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ ప్రెసిడెంట్ షేక్. మీరా, వర్కింగ్ ప్రెసిడెండ్ మొహమ్మద్ మీరా సాహెబ్, యూత్ కమిటీ యూత్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రహీం ఖురేషీ, సెక్రటరీ పఠాన్ యాకుబ్ జానీ, ట్రెజరీలు షేక్.సలీం, షేక్.నయీమ్, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మత సామరస్యం

ముదిగొండ: మండలంలోని వల్లబిలో మత సామరస్యం వెల్లివిరిసింది. గ్రామంలోని 150 ముస్లిం కుటుంబాలకు స్థానిక పురోహితుడు శ్రీమహంకాళీ పెద్దరామప్పశాస్త్రి సోమవారం కిలో చొప్పున సేమియా, పంచదార పంపిణీ చేశారు. అందరూ రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలనే భావనతో మూడు క్వింటాళ్ల మేర సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. శ్యాంచరణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

మధిర: మతసామరస్యానికి మధిర ప్రాంతం పెద్దపీట వేస్తోందని పారిశ్రామికవేత్త కోనా జనార్దన్‌రావు తెలిపారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సోమవారం ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. లడక బజార్‌లోని మసీదు వద్ద ఇఫ్తార్ విందు ఇవ్వగా, కోనా శ్రీధర్, యరమల శ్రీనివాస్ రెడ్డి, ముమ్మా దుర్గాప్రసాద్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

రూ.151 చెల్లిస్తే ఇంటికే భద్రాద్రి తలంబ్రాలు

సత్తుపల్లిటౌన్: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణ తలంబ్రాలు రూ.151లకే ఇంటి వద్దకు ఆర్టీసీ కార్గో ద్వారా చేర్చబడతాయని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం డిపో కార్యాలయంలో ముత్యాల తంబ్రాల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా తలంబ్రాలను పొందే అవకాశం కల్పించబడిందన్నారు. అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, సూపరింటెండెంట్ రాములు, బాబురావు, పీపీ రావు, కార్గో ఎగ్జిక్యూటివ్ మునీర్‌పాషా, కిరణ్‌బాబు, విబీఓ కిన్నెర ఆనంద్ పాల్గొన్నారు.

పరామర్శ

వైరా/ఏన్కూరు: వైరా మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకుడు ఫణితి ఉషా సైదులు తల్లి ఫణితి వరలక్ష్మి ఇటీవల మృతి చెందగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఏన్కూరులోని కేసుపల్లిలో ఇటీవల మృతిచెందిన శెట్టిపల్లి సురేష్, అనంతారం కాలనీ నాచారంలో మృతి చెందిన నారాయన కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కొణిజర్ల ఎంపీపీ మధు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో విద్యార్థి ప్రతిభ

సత్తుపల్లి: సూచర్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించిన సీవీరామన్ స్టేట్ లెవల్ ఒలంపియాడ్ పరీక్షలో సత్తుపల్లి వీవీ విద్యాలయం విద్యార్థి ప్రతిభ చూపాడు. పాఠశాలకు చెందిన 3వ తరగతి విద్యార్థి ఎం.కేశవనందన్ జిల్లా స్థాయి ప్రథమ ర్యాంక్ సాధించి ప్రముఖ సింగర్ చంద్రబోస్, డాక్టర్ కిరణ్, సతీష్‌రెడ్డిల చేతుల మీదుగా యంగ్‌జీనియర్స్ అవార్డు అందుకున్నాడు. ఈ బాలుడిని కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీ అభినందించారు.

ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి



సత్తుపల్లి: ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, దయానంద్

పెనుబల్లి: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ అభ్యర్థిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సోమవారం మండలంలోని వీయంబంజర్ సప్తపది ఫంక్షన్‌హాల్ జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే, మట్టా దయానంద్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ భలోపేతానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బుల సంచులతో బేరసారాలు చేసినా ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టారన్నారు. ఎప్పటినుంచో వెన్నంటి ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. అందరూ కాంగ్రెస్ గెలుపునకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, సోమరాజు సీతారామారావు, శ్రీనివాసరెడ్డి, సరోజిని, రామారావు, వెంకటేశ్వర్లు, కమలాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ..

సత్తుపల్లి: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు జరుపుకునేలా ప్రతిఏటా కమల్ కన్సల్టెన్సీ నిర్వాహకులు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలో సోమవారం కమల్ కన్సల్టెన్సీ, కమల్‌మిత్ర బజాజ్ షోరూం ఆధ్వర్యాన రూ.2 లక్షల విలువలైన రంజాన్ సరుకులను పట్టణంలోని సుమారు 200 మంది నిరుపేద కుటుంబాలకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్‌తో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి షాకీర్, ఎండి మున్వర్, ఎండి కమల్‌పాషా, రెహానాబేగం, రహ్మత్ పాషా, అబీదాబేగం, మారూఫ్, అర్మాన్, యూనిస్, ఎస్‌కె రఫీ, ముస్తాఫా, చల్ల గుళ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, ఐ.శ్రీను, నారాయణవరపు శ్రీనివాస్, బుడేస్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన..

సత్తుపల్లిరూరల్: ఉపాధి సమస్యలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాగమయి స్పందించి సోమవారం సత్తుపల్లిలోని రేజర్ల, వేంసూరులోని లింగపాలెం గ్రామాల్లోని ఉపాధి కూలీలను పరామర్శించి మాట్లాడారు. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



తల్లాడ: కూలీలతో మాట్లాడుతున్న
ఏపీడీ వెంకటపతిరాజు, ఎంపీడీఓ చంద్రమౌళి

ముదిగొండ/తల్లాడ: ముదిగొండ మండలంలోని ముత్తారం, ఖానాపురం, వనంవారికిష్టాపురం, గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి సోమవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో చేపడుతున్న చెరువులో పూడికతీత, పంటకాలువల్లో పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. అదే విధంగా తల్లాడలోని అన్నారుగూడెంలో ఉపాధి పనులను ఏపీడీ వెంకటపతిరాజు, ఎంపీడీఓ చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ కోటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి పి.వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలకు వేతనాలు పెంచాలి..

మధిర(చింతకాని): మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకిరాములు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ఆయన మాట్లాడుతూ.. రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, 200రోజులు పని కల్పించాలన్నారు. వేసవి దృష్ట్యా పనిప్రదేశంలో కనీస వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉపేందర్, నాయకుడు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



ముచ్చవరంలో అమ్మ ఆదర్శ పాఠశాలను
తనిఖీ చేస్తున్న కల్లూరు ఎంపీడీఓ చంద్రశేఖర్

కల్లూరురూరల్: మండలంలోని ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను త్వరగా పూర్తి చేయాలని కల్లూరు ఎంపీడీఓ చంద్రశేఖర్ కోరారు. మండలంలోని ముచ్చవరం గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాలను సోమవారం పరిశీలించారు. ఈ పాఠశాలలో చేపట్టే మౌలిక సదుపాయల కోసం మంజూరైన రూ.50 వేలతో.. చేపట్టే పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. అదే విధంగా ముచ్చవరం, ఓబులరావు బంజరు పాయపూరు, హనుమతాండ పంచాయతీలలో పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ వనాల్లో ఎండు గడ్డిని తొలగించాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి



ఆచార్య జట్టుకు ప్రథమ బహుమతి
అందిస్తున్న ఎస్సై కొండల్‌రావు

తల్లాడ: గెలుపోటములు సహజమని వాటిని క్రీడా స్ఫూర్తితో సమంగా తీసుకొని ముందుకు సాగాలని తల్లాడ ఎస్సై బి.కొండల్‌రావు అన్నారు. మండలంలోని నూతనకల్ గ్రామంలో ఎన్‌పీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి టోర్నమెంట్ క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకుడు సలీం సుందర్ అధ్యక్షతన నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో ఎస్సై పాల్గొని మాట్లాడారు. పట్టుదలతో లక్ష్యాన్ని సాధిస్తే విజయం మీ సొంత అవుతుందన్నారు. ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతులు సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం, పెంట్లం ఆచార్య టీం, సుభాష్ లెవన్స్ టీం కొత్త మిట్టపల్లి, రామానుజవరం టీంలకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణపు రమేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, గణేకుల రవి, అనీల్‌కుమార్, వరికొల్లి రమేష్, వెంకటయ్య, తెనాలి దినేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

తనికెళ్లలో సాయుధ దళాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

కొణిజర్ల: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొణిజర్ల మండలం తనికెళ్లలో సోమవారం సాయంత్రం సాయుధ దళాలు కవాతు నిర్వహించారు. ఎస్‌ఐ జె.శంకరరావు సారథ్యంలో కేంద్ర బలగాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. మే 13న పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కలిపించే విధంగా కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాని, గ్రామాల్లో ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజలను ప్రలోభ పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన



మట్టి పరీక్షలపై రైతులకు వివరిస్తున్న
ఏఓ పవన్‌కుమార్

వైరారూరల్: మండల పరిధిలోని గన్నవరం గ్రామ పంచాయతీలో శీలం కొండారెడ్డి వరిక్షేత్రంలో మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ రైతులకు భూసార పరీక్షలపై సోమవారం అవగాహన కల్పించారు. మట్టి నమూనాలు సేకరించి రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనపై..

వైరారూరల్: మండలంలోని గన్నవరం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం అశ్వారావుపేట కళాశాల విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆనంతరం ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట కళాశాల విద్యార్థినులు సిద్ర, తభస్సు, సుష్మిత, జశ్విని, లాస్య, పూజిత తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోరుకొండిలో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

కల్లూరురూరల్: మండలంలోని చిన్నకోరుకొండి చెరువు నుంచి పంట పొలాలకు చెరువు మట్టిని తీసుకెళ్తామని కొంతమంది రైతులు జలవనరుల శాఖ నుంచి అనుమతులు పొందారు. వీరిలో కొంత మంది రైతులు చెరువు మట్టిని ఇళ్ల స్థలాలకు, నూతన ఇళ్ల ప్లాట్లకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో రోడ్లపై మట్టి పెల్లలు పడుతున్నాయని, దీంతో దుమ్ము, దూళి లేస్తున్నా.. కనీసం నీళ్లు కూడా చల్లడం లేదని గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు మట్టి తోలకాలను క్రమబద్ధీకరించారు. అదేవిధంగా అదే విధంగా రోడ్లపై నీరు చల్లాలని నిర్వాహకులను ఆదేశించారు. అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తప్పవని ఇరిగేషన్ శాఖాధికారులు హెచ్చరించారు.

గోల్డ్ అప్రైజర్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న శ్రీపాద జగదీష్

మధిర: జాతీయస్థాయిలో గోల్డ్ అప్రైజర్‌గా పని చేస్తూ ఉత్తమ ప్రతిభ చాటిన శ్రీపాద జగదీష్‌కు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు లభించింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబి) 88 సంవత్సరాల స్వాతకోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో 2023-24 సంవత్సరంలో బెస్ట్ పెర్ఫామెన్స్ చాటిన గోల్డ్ అప్రైజర్‌కు సంబంధించి జాతీయ స్థాయిలో మధిరకు చెందిన శ్రీపాద జగదీష్‌కు ఈ అవార్డు అందజేశారు. అత్యుత్తమ సేవలు అందించి బెస్ట్ పెర్ఫామెన్స్ అవార్డు అందుకున్న జగదీష్‌ను మధిర ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ టి సంగీత్, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక

వేంసూరు: వేసూరు మండల పాస్టర్ల ఫెలోషిప్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల పరిధిలోని అమ్మపాలెం ఫెయిత్ చర్చిలో వేంసూరు మండల పాస్టర్ల ఫెలోషిప్ (పీఏటీ) కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేంసూరు మండల పాస్టర్ల ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షుడుగా పాస్టర్ రెవ॥ నక్కా సుందర్‌రావు, గౌరవ అధ్యక్షుడిగా పాస్టర్ లాలయ్య, ఉపాధ్యక్షుడు బోయ ప్రసాద్, సెక్రటరీగా పాస్టర్ సురేష్, జాయింట్ సెక్రటరీ పాస్టర్ మోజేస్, ట్రెజరర్ పాస్టర్ జోసఫ్‌రాజ్, జాయింట్ ట్రెజరర్ పాస్టర్ లాజరస్ లతో పాటు మరికొంత మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా హరీష్

మధిరరూరల్: నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్‌టీఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ హరీష్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా హరీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎన్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలువాయి ఉషాకిరణ్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయి ఎల్లం, మేడా విజయ్ కుమార్, అశ్విని, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ఎర్రుపాలెం: తెలంగాణా తిరుపతి జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 9నుంచి శ్రీవారి వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబైంది. ఈ మేరకు ఆలయ ప్రాంగణం అంతటా రంగవల్లులతో ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఈఓ కె.జగన్మోహన్‌రావు సోమవారం తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

బోనకల్: మండలంలోని కలకోట బస్టాండ్ వద్ద కల్వరి పాస్టర్ సుంకర ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని కల్వరి పాస్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5 గ్రామాల కూడలి బస్టాండ్ సెంటర్ కావడంతో ప్రయాణీకుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలపరిధిలోని వల్లబిలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీఓ పెగ్లపాటి సూర్యనారాయణ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంతియాజ్ పాల్గొన్నారు.

మరోసారి బీజేపీదే అధికారం



ఎర్రుపాలెం: రేమిడిచర్లలో ప్రచారం చేస్తున్న
తాండ్ర వినోదరావు, నాయకులు

మధిర/ఎర్రుపాలెం: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని, కేంద్రంలో మరోమారు బీజేపీదే అధికారమని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు అన్నారు. మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం ఆయన మధిర పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించగా.. ఆత్కూరు, సిరిపురం మీదుగా మల్లవరం గ్రామం వరకు కొనసాగింది. అదే విధంగా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం, రేమిడిచర్ల, ఎర్రుపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో స్థానిక ఆయకులతో కలిసి పర్యటించారు. తొలుత తెలంగాణా తిరుపతి జమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలతో, మహిళలతో మాట్లాడారు. ఈ క్రమంలో మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన పార్టీ నాయకుడు ఇత్తడి రమేష్ చిత్ర పటానికి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ, నాయకులు చిలువేరు సాంబశివ రావు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, నూతక్కి నరసింహారావు, మర్సకట్ల స్వర్ణాకర్, నాయకులు విజయరాజు, కోటేశ్వరరావు, చంద్రమౌశేశ్వరరావు, పురుషోత్తం, అచ్చారావు, నాగేశ్వరరావు, రాముగౌడ్, సురేష్ బాబు తదితరుల పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి హెల్ప్‌లైన్



మధిరలో హెల్ప్‌లైన్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్

మధిర/వైరా: తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మధిర, వైరా మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫి ఉల్లా, వేణు తెలిపారు. మధిర, వైరా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్‌ను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని తాగునీటికి సమస్య ఉంటే తక్షణమే 9963386850 నంబర్‌కు, అదే విధంగా వైరా పట్టణంలోని వారు 9666926606, 9705280213, 8008491683 నంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే సిబ్బంది వచ్చి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్ రెడ్డి, మేనేజర్ రవీంద్ర, మున్సిపల్ ఆర్ఐ రాము తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు, ప్రకృతికి మధ్య అనుబంధం

– ప్రముఖ ప్రజాకవి గొడిసల జయరాజు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జయరాజు,
పక్కన పాఠశాల యజమాన్యం

వైరా: పాట అంటే తనకు ప్రాణమని, పాటే జీవితమని ప్రముఖ ప్రజాకవి గొడిసల జయరాజు తెలిపారు. వైరాలోని లయన్స్ విద్యానగర్‌లో న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాల 9వ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించగా.. ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పిల్లలు, ప్రకృతికి మధ్య అవినాభావం సంబంధం ఉందని.. అందుకే పిల్లలను ప్రకృతికి దగ్గరగా ఉంచాలని సూచించారు. తద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండి మంచి విజయాలు సాధిస్తారని అభిప్రాయపడ్డారు. స్వాతంత్రం కోసం పోరాడిన భగత్‌సింగ్ లాంటి వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులుగా పని చేయాలని సూచించారు. ఫెమా కన్వీనర్ ముమ్మా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్లు, టీవీల కారణంగా పిల్లలు తప్పులు చేయకుండా జాగ్రత్త వహించాలనితెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు, డైరెక్టర్లు కుర్రా సుమన్, కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్ రావు, ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఏఓ ఎస్.నరసింహారావు తదితరులు పాల్గొనగా, విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఆయిల్‌పామ్ తోట దగ్ధం

మధిర(చింతకాని): మండలంలోని కొదుమూరులో సిరిపురపు ఉమారాణికి చెందిన నాలుగెకరాల ఆయిల్ పామ్ తోట సోమవారం కాలిపోయింది. రహదారి పక్కన చెత్తకు గుర్తుతెలియని వ్యక్తి నిప్పంటించటంతో మంటలు సమీపంలోని పంట పొలాలు, ఆయిల్‌పామ్ తోటకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న ఖమ్మం అగ్నిమాపక శాఖ ఫైర్ ఆఫీసర్ రాజేశ్వరరావు, సిబ్బంది రామారావు, రాంబాబు, వీరస్వామి, తదితరులు చేరుకుని స్థానికులతో కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా, తోట కాలిపోవడంతో రూ.4 లక్షల మేర నష్టం ఎదురైందని రైతు ఉమారాణి తెలిపారు.

యువకుడిపై పోక్సో కేసు

మధిరరూరల్: మండలంలోని రాయపట్నంకు చెందిన యువకుడిపై మధిర టౌన్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన మళ్ల కార్తీక్(27) అదే గ్రామంలో మైనర్ బాలికను వేధిస్తుండగా.. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కార్తీక్ పోక్సో నమోదు చేసి అరెస్ట్ చేయగా, రిమాండ్ చేసినట్లు సీఐ మధు తెలిపారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై వాగ్వాదం

కారేపల్లి: ఓ దుకాణాదారుడు తన షాపుకు ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డుపైకి వచ్చి నిర్మాణం చేపట్టుతుండటంతో.. మరో దుకాణాదారుడు ఇది నా షాపుకు ఎదురుగా ఉన్న మెయిన్‌రోడ్డు స్థలం, కావునా.. ఈ స్థలం నాదే అంటూ వాగ్వాదానికి దిగిన ఘటన కారేపల్లిలోని బస్టాండ్ సెంటర్‌లో సోమవారం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఇరు దుకాణాదారుల కుటుంబ సభ్యులు సైతం ఒకరిపై మరొక్కరు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్థానికులు కలుగజేసుకొని వారిని వారించటంతో ఆందోళన సద్దుమణిగింది. ఇదిలా ఉండగా.. ఇటీవల కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి సినిమాహాల్ సెంటర్, అంబేడ్కర్ సెంటర్ వరకు మెయిన్‌రోడ్డు పైకి వచ్చిన అక్రమ కట్టడాలను అధికారులు దగ్గరుండి కూల్చివేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కారేపల్లి: గ్రామ పంచాయతీ వర్కర్లకు 8నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని మండల జీపీ వర్కర్లు సింగరేణి ఎంపీడీఓ సురేందర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని 41గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 131 మంది జీపీ వర్కర్లకు జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు.కార్యక్రమంలో జీపీ వర్కర్ల సంఘం నాయకులు నరేందర్, ఎస్‌కే హుస్సేన్, బోళ్ల కొమరయ్య, పి.తిరపయ్య, ఏ.గౌతమ్, జే.యాదగిరి, రాంబాబు, బ్రహ్మం, అశోక్, శ్రీను, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక వేలం పాట

తల్లాడ: తల్లాడ పోలీస్ స్టేషన్ సమీపంలో పట్టుబడ్డ లారీ ఇసుకను సోమవారం వేలం పాట నిర్వహించారు. తల్లాడ తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో ఆర్ఐ భాస్కర్ ఇసుకకు వేలం నిర్వహించారు. ఈ వేలంలో వేమిరెడ్డి నరసింహారెడ్డి రూ.15,900కు వేలం ఇసుకను దక్కించుకున్నారు.

పీజీ ఎంట్రన్స్‌పై అవగాహన

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కెరీయర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యాన పీజీ ఎంట్రన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడగా.. గతేడాది క్యాంపస్ సీట్లు సాధించిన పీజీ విద్యార్థులు సంజయ్, నరేంద్ర, రాజేశ్వరి, తిరుపతమ్మ, గ్రీష్మ, మౌని క, రాజ్‌కుమార్, రాఘవేంద్ర, వెన్నల, వేణులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ కోఆర్డినేటర్ రామచంద్రరావు, శ్రీధర్, వీరన్న, రాంబాబు, వినోద్, శ్రీనివాస్, మధు, మాధవి, విజయలక్ష్మి, సుభాషిణి పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉగాది వేడుకలు



ఉగాది పచ్చడి పంచుతున్న ఠాగూర్ యాజమాన్యం

వైరా: వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థల్లో సోమవారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు ఉగాది పచ్చడి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎస్ఎస్ఎస్ పీఓ లింగరావు, అధ్యాపకులు మజీద్, వేణు, నాగలక్ష్మి, లత, నరేంద్ర, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్‌లో..



కవితలు చదువుతున్న విద్యార్థులు

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉగాది వేడుకలను పురస్కరించుకోని 'బాల కవి సమ్మేళనం 'నిర్వహించారు. ఉపాధ్యాయుడు జీవీ సూర్యప్రకాష్ ఉగాది, ఉగాది పచ్చడి, కవి సమ్మేళనం ప్రాముఖ్యతలను వివరించారు. ఆనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, కిరణ్, శ్రీనివాసులు, నరసింహారావు, చంద్రశేఖర్, మాధవి, శ్రీలత పాల్గొన్నారు.